క్లుప్తంగా

సీసీ రోడ్డు పనుల పరిశీలన

పాకాల: మండలంలోని దామలచెరువు పంచాయతీ కుక్కలపల్లిలో తుడా నిధులు రూ.6 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎంపీటీసీ గౌతమి ఆదివారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించిన చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు వినాయక, నాగరాజ, కిరణ్, గోపి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

తిరుపతి మంగళం: ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మంగళం తిరుమలనగర్ పంచాయతీలోని తుడా క్వార్టర్స్‌లోని సచివాలయం వద్దఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆ పంచాయతీ అధ్యక్షుడు గుండ్రాజు శివశంకర్‌రాజు తెలిపారు. ఈ అవకాశాన్ని పంచాయతీలోని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని ఆదివారం ఎంపీ సంజీవ్ కుమార్, ఎమ్మెల్యే నవాజ్ బాష, సినీ రచయిత విజయేంద్రప్రసాద్, బేబీ సినిమా చిత్ర పరిశ్రమ యూనిట్, హీరో ఆనంద్ దేవరకొండ దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా అధికారులు లడ్డూ, ప్రసాదాలతో సత్కరించారు.

సంతలో అన్నదానం



అన్నదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

చంద్రగిరి(తిరుపతి రూరల్): నియోజకవర్గంలో ప్రతి రైతు కుటుంబానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబం అండగా ఉంటుందని వైఎస్సార్ సీపీ చంద్రగిరి పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. చంద్రగిరి సంతలో ఆదివారం అన్నదానం చేశారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని సంతల్లో రైతులు, వ్యాపారులు, స్థానికులకు ఇబ్బంది లేకుండా సొంత నిధులతో గేటు చెల్లించారని తెలిపారు. అలాగే రైతులు, ప్రజలకు అన్నదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.


బీఎస్.రావుకు నివాళి



బీఎస్.రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థ ప్రతినిధులు

తిరుపతి ఎడ్యుకేషన్: శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ బీఎస్.రావు సంస్మరణ సభను ఆ విద్యాసంస్థలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏజీఎం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతే లక్ష్యంగా బీఎస్.రావు వినూత్న అకడమిక్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. మారుమూల గ్రామాల్లోని విద్యార్థులు సైతం ప్రతిష్టాత్మకమైన ఐఐటీ, ఎన్ఐటీ, ఎయిమ్స్‌లో సీట్లు సాధించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేశారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో తెలుగు విద్యార్థులు అగ్రభాగంలో నిలిచేలా ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. 2023లో జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్‌లో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో శ్రీచైతన్య మొదటి స్థానం సాధించడం వెనక డాక్టర్ రావు ఏర్పాటుచేసిన పునాదులే కారణమన్నారు.

మలబార్‌లో స్పార్కిల్ ఆఫ్ హెవెన్ ఆభరణాలు



ఆభరణాలను విడుదల చేస్తున్న కస్టమర్లు

తిరుపతి కల్చరల్: తిరుపతి నగరం ప్రకాశం రోడ్డులోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో సబ్-బ్రాండ్ మైన్ డైమండ్ జ్యువెలరీ స్పార్కిల్ ఆఫ్ హెవెన్ సరికొత్త ఆభరణాలను ఆదివారం విడుదల చేసింది. షోరూం హెడ్ టీకే.రిజీష్ మాట్లాడుతూ మహిళల కోసం వివిధ ఆకృతుల్లో ఉన్న వజ్రాలతో మేళవించిన ఆభరణాలు మహిళలను విశేషంగా ఆకట్టుకుంటాయన్నారు. రూ.30 వేల నుంచి ఆభరణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

కోనేటి సుబ్బరాజుకు కళాకారుల సత్కారం



తిరుపతి కల్చరల్: డాక్టరేట్ పొందిన టీటీడీ ఏఈ, ఎస్వీ నాట్య కళాపరిషత్ కార్యదర్శి, దర్శకుడు, కళాకారుడు కోనేటి సుబ్బరాజును ఆదివారం తిరుపతి కళాకారులు ఘనంగా సత్కరించారు. సుబ్బరాజు శ్రీనివాస కల్యాణం , లవకుశ వంటి పౌరాణిక పద్యనాటకాలను దేశ వ్యాప్తంగా ప్రదర్శనలు ఇచ్చారు. ఆయన ఇటీవల మైసూర్ యూనివర్సిటీలో శ్రీకృష్ణదేవరాయలు కళావైభవం అనే అంశంపై పరిశోధన చేశారు. దీంతో ఆయనకు వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది.

దేశం మెచ్చేలా జగనన్న సంక్షేమ పథకాలు

- జగనన్న చేసిన మేలే విజయాన్ని అందిస్తుంది
- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి
- 7వ డివిజన్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం



ప్రజలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, టౌన్ బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి

తిరుపతి మంగళం: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్లలో అందించిన సంక్షేమ పథకాలు దేశం మెచ్చేలా ఉన్నాయని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. ఆయన ఆదివారం మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, డివిజన్ అధ్యక్షుడు చిమట రమేష్, టౌన్ బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్రారెడ్డితో కలిసి 7వ డివిజన్ కొర్లగుంటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఆయన మాట్లాడుతూ ఏ గడపకు వెళ్లినా జగనన్న అందించిన సంక్షేమ పథకాల ద్వారా రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు పొందిన వారే ఉన్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్థానికులు చెప్పిన సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేలా అధికారులకు ఆదేశించారు. జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు రాలేదని, సమస్యలున్నాయని ప్రజల నుంచి ఫిర్యాదులు రాని విధంగా సేవలందించాలని వాలెంటీర్లతో పాటు పార్టీ నాయకులకు సూచించారు. దేశ రాజకీయ చరిత్రలోనే ఏ నాయకుడూ అందించలేనన్ని సంక్షేమ పథకాలను అందించిన జగనన్నను ప్రతి ఒక్కరూ ఆదరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో జగనన్నకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకే ప్రతిపక్ష నాయకులు విమర్శలకు దిగుతున్నారని తెలిపారు. జగనన్న పేదప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో తిరిగి గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పుల్లూరు అమరనాథ్‌రెడ్డి, టి.మునిరామిరెడ్డి, రామస్వామి వెంకటేశ్వర్లు, దూది కుమారి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు వేమూరి జ్యోతిప్రకాష్, కాసీమ్, పాముల రమేష్‌రెడ్డి, కంకనాల రమేష్, బి.రవిచంద్రారెడ్డి, ధనశేఖర్, వెంకటేష్‌రాయల్, జగదీష్, ఈశ్వర్, పురుషోత్తం, అముల్‌బాబు, నాదముని, శ్యామల పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ రోడ్లకు శ్రీవారి సేవకుల పేర్లు



తిరుమలనంబి రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూమన, మేయర్, డిప్యూటీ మేయర్లు

- ప్రజల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట
- ఆధ్యాత్మిక నగరం అభివృద్ధికి కృషి
- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి తుడా: ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం తిరుపతిలోని రోడ్లకు శ్రీవారి సేవకుల పేర్లను నామకరణం చేస్తున్నట్టు ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం మేయర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, భూమన అభినయ్‌రెడ్డితో కలిసి ఉపాధ్యాయనగర్‌లోని తిరుమలనంబి మాస్టర్ ప్లాన్ రోడ్డు, 8వ డివిజన్‌లో అభివృద్ధి చేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తిరుమల శ్రీవారికి అనన్య సేవలందించిన మహానుభావుల పేర్లు కాలగర్భంలో కలిసిపోకూడదన్న ఉద్దేశంతో మాస్టర్ ప్లాన్ రోడ్లకు వారి పేర్లు పెడుతున్నామని తెలిపారు. శ్రీవారి ఆలయ వ్యవస్థలో తిరుమలనంబి పాత్ర కీలకమని, ఆయన పేరును గ్రాండ్ వరల్డ్ రోడ్డుకు తిరుమలంబి మార్గంగా నామకరణం చేశామన్నారు. ఇటీవల ప్రారంభించిన మాస్టర్ ప్లాన్ రోడ్లకు సామవాయి, తొండమాన్ చక్రవర్తి, రామానుజాచార్యుల పేర్లను పెట్టామన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయనగర్ అభివృద్ధి కోసం రూ.10.50 కోట్లు ఖర్చు చేశామన్నారు. 50 డివిజన్లలోని అన్ని ప్రాంతాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. టౌన్ బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, కార్పొరేటర్లు మునిరామిరెడ్డి, అనిల్ కుమార్, కేతం జానకి, రామస్వామి వెంకటేశ్వర్లు, నరసింహఆచారి, ఆదం రాధాకృష్ణారెడ్డి, హనుమంత నాయక్, ఎస్ఈ మోహన్, ఎంఈ వెంకట్రామిరెడ్డి, డీఈఈ విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఆధునిక వైద్య విధానంలో లేజర్ ప్రోక్టాలజీ కలికితురాయి



జ్ఞాపిక అందుకుంటున్న సిపాయి సుబ్రమణ్యం

తిరుపతి తుడా: వైద్య రంగంలో సాంకేతికత అందుబాటులోకి వస్తోందని, ఇందులో లేజర్ ప్రోక్టాలజీ విభాగం ఓ కలికితురాయిగా మిగిలిపోతుందని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. చెన్నైలో కోలో రెక్టల్ సర్జన్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహించిన జాతీయ సదస్సులో ఆదివారం ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మొలలు, ఫిస్టులా, ఫిషర్, సైనస్, వెరికోస్ వీన్స్ తదితర వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ ఆధునిక లేజర్ చికిత్సా విధానం ఎంతో దోహదం చేస్తుందన్నారు. లేజర్ ప్రోక్టాలజీ చికిత్సతో కోత, కుట్లు, రక్తం నష్టం లేకుండా చికిత్స చేయవచ్చని పేర్కొన్నారు. చికిత్స అనంతరం రోగి 12 గంటల్లోనే సాధారణ స్థితికి వస్తాడని వెల్లడించారు.

తుదిదశలో శ్రీనివాస సేతు పనులు

తిరుపతి తుడా: శ్రీనివాస సేతు పనులు తుది దశకు చేరుకున్నాయని, ఆగస్టు మొదటి వారంలో పనులు పూర్తయి అందుబాటులోకి తీసుకువస్తామని స్మార్ట్ సిటీ ఎండీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత తెలిపారు. ఆమె ఆదివారం రిలయన్స్ మార్ట్ వద్ద రైల్వే లైన్‌పై చేపట్టిన శ్రీనివాస సేతు నిర్మాణ పనులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఆమె మాట్లాడుతూ శ్రీనివాస సేతుపై పూర్తిగా ఫుట్‌పాత్, గ్రీనరీ పెంపు, జీబ్రా లైన్లు తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ఈ మోహన్, ఆప్కాన్స్ ప్రతినిధి రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మోహన్‌రాజ్‌కు సత్కారం



తిరుపతి కల్చరల్: తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా ఎంపికై న మోహన్‌రాజ్‌ను ఆదివారం తిరుపతి, ఏపీ హోటల్స్ అసోసియేషన్ నేతలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ హోటల్స్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యుడు, చిల్లీస్ అధినేత అంజి, రేగాలియా అధినేత నితిన్, వీకే రెసిడెన్సీ అధినేత సూర్యప్రకాష్, టుక్ టుక్ వాలా అధినేత లోకేష్, టేబుల్ సైన్ అధినేత వైష్ణవ్ పాల్గొన్నారు.

పాకాల మండలం పంచాయతీ పార్టీ అధ్యక్షుల నియామకం



గౌస్‌బాషా, హేమంత్‌రెడ్డి, నాగూర్, వేణుగోపాల్, కృష్ణమూర్తినాయుడు, రామచంద్ర, రహీం



భాస్కర్‌రెడ్డి, షబ్బీర్‌సాహెబ్, మురళీధర్, కేశవులురెడ్డి, రవి, వాసు, సుధాకర్



పవన్‌కుమార్, దొరస్వామి, నాగరాజు, రెడ్డెప్పరెడ్డి, బాలకృష్ణనాయుడు, గణపతి

పాకాల: మండలంలోని పంచాయతీలకు వైఎస్సార్ సీపీ అధ్యక్షులను నియమిస్తూ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. దామలచెరువు-1కి ఎస్.గౌస్‌బాషా, దామలచెరువుకి-2కి జి.హేమంత్‌రెడ్డి, ఉప్పరపల్లికి నాగూర్, పెద్దరామాపురానికి పి.వేణుగోపాల్‌రెడ్డి, కొత్తఒడ్డిపల్లికి బి.కృష్ణమూర్తినాయుడు, పదిపుట్లబైలుకి టి.రామచంద్ర, పేరసానిపల్లికి డి.రహీం, మొగరాలకి కె.భాస్కర్‌రెడ్డి, రమణయ్యగారిపల్లికి పి.షబీర్‌షాహెబ్, వల్లివేడుకి డి.మురళీధర్, ఈ-పాలగుట్టపల్లికి వి.కేశవుల్‌రెడ్డి, గానుగపెంటకి వి.రవి, మద్దినాయనపల్లికి బి.వాసు, పాకాల-2 సుధాకర్, చెన్నుగారిపల్లికి టి.పవన్‌కుమార్, పెద్దబైనపల్లికి ఎం.దొరస్వామి, ఇరంగారిపల్లికి నాగరాజు, గాదంకి కి ఎం.రెడ్డెప్పరెడ్డి, ఆదినపల్లికి బాలకృష్ణనాయుడు, లింగనపల్లికి గణపతి నియమితులయ్యారు. అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని వారికి ఎమ్మెల్యే సూచించారు.

108 ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గం ఎంపిక



తిరుపతి కల్చరల్: 108 అంబులెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ తిరుపతి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎంపిక చేశారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడిగా టి.రామకృష్ణ, అధ్యక్షుడిగా కె.మహేష్, ఉపాధ్యక్షుడిగా వి.శ్యామ్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.మునిరాజ, కార్యదర్శిగా ఎం.పెంచలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.సునీల్, కోశాధికారిగా కె.కేశవులురెడ్డి, మహిళా సభ్యురాలుగా డి.ప్రశాంతి, ఏడుగురు సభ్యులు ఏకగ్రీవంగా నియమితులయ్యారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మొక్కలు నాటుతున్న రైల్వే పోలీసులు

తిరుపతి అర్బన్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని తిరుపతి రైల్వే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ వెల్లడించారు. తిరుపతి వెస్ట్ ఆర్పీఎఫ్ బ్యారెక్స్ పరిసర ప్రాంతాల్లో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ విచ్చలవిడిగా చెట్లను నరికేయడంతో వాతావరణం కలుషితం అవుతోందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించి తమ వంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రైల్వే ఎస్ఐ రాంబాబు పాల్గొన్నారు.

ఘనంగా బుద్ధ వందనం

పాకాల: స్థానిక అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం బుద్ధ వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ భవన్ అధ్యక్షుడు ఆనందయ్య మాట్లాడుతూ బౌద్ధ ధర్మంలో శాంతి, ప్రజ్ఞ, కరుణ, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం ఉన్నాయని తెలిపారు. భవన్ ఉపాధ్యక్షుడు ప్రభు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అమలుచేయకుండా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన విధించాలని, అక్కడ మైనారిటీలపై జరుగుతున్న దాడులను నియంత్రించాలని కోరారు. అంబేడ్కర్ కమిటీ సభ్యులు బౌద్ధ భిక్షు బంతి, బాబ్జీ, విజయమోహన్, సుధాకర్, నాగరాజు, నారాయణ, ఆదికేశవులు, శ్రీనివాసులు, వెంకటేశు, బాలగణేష్ పాల్గొన్నారు.

ఘనంగా చాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ ప్రమాణం

- తిరుపతి నగర ప్రతిష్ట పరిరక్షణలో భాగస్వాములు కావాలి
- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పిలుపు



తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే భూమన, సీపీఐ నారాయణ

తిరుపతి కల్చరల్: తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యులతో ప్రమాణం చేయించారు. ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక తిరుపతి నగర సంస్కృతి పరిరక్షణలో చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు వ్యాపారాలతోనే సరిపెట్టకుండా సామాజిక సేవల్లోనూ ముందుండడం అభినందనీయమన్నారు. ఆధ్యాత్మిక భక్తితో పాటు సంప్రదాయాలు, సంస్కృతులకు ఆలవాలంగా నిలిచిన, గొప్ప చరిత్ర కలిగిన తిరుపతి నగర ప్రతిష్టను కాపాడుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు. తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా మోహన్‌కుమార్ రాజు, కార్యదర్శిగా కె.వాసుదేవ్, కోశాధికారిగా ఎస్.అయ్యప్ప, గురప్పశెట్టి, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ పూర్వపు కార్యదర్శి పి.మధుసూదనరావు వార్షిక నివేదికను అందించారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ముత్తిశెట్టి రవి, మధు, శ్యామ్, చలమయ్య, జేవీ.క్రిష్ణయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ చంద్రశేఖర్

తిరుపతి కల్చరల్: విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ పి.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. విద్యుత్ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. 1999- 2004 మధ్య ఉద్యోగాల్లో చేరిన వారికి జీపీఎఫ్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వ సీపీఎస్ ఉద్యోగులతో సమానంగా సర్వీసులో ఉన్న ఈపీఎఫ్ హోల్డర్లకు అమలు చేయాలన్నారు. జేఎల్ఎం గ్రేడ్ -2 సేవల క్రమబద్ధీకరణ చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టి మృతుల కుటుంబ సభ్యులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని, త్వరగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యానికి తాము ఇచ్చిన నోటీసు మేరకు ఈ నెల 27 నుంచి దశల వారీగా ఆందోళనలు చేపడతామన్నారు. ఆగస్టు 10 నుంచి సమ్మె బాట పడతామని పేర్కొన్నారు. సమావేశంలో జేఏసీ ప్రతినిధులు ప్రతాప్‌రెడ్డి, కేవీ.శేషారెడ్డి, రాఘవరెడ్డి, వి.గోపి, నాగప్రసాద్, రవికుమార్ పాల్గొన్నారు.

నవోదయ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

తిరుపతి ఎడ్యుకేషన్: నవోదయ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తిరుపతి వరదరాజనగర్‌లోని విశ్వం విద్యాసంస్థల అధినేత ఎస్.విశ్వనాథరెడ్డి తెలిపారు. ఆ పాఠశాలలో ఆదివారం నవోదయ పాఠశాలలో అడ్మిషన్లు, ప్రవేశ పరీక్ష విధానంప అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూళ్లు నాణ్యమైన విద్య, గుణనిర్మాణం, వ్యక్తిత్వ సుసంపన్నతకు బెంచ్‌మార్క్ అని తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయాలు విద్యార్థులకు ఉచితంగా విద్యనందిస్తూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయని తెలిపారు. సైనిక్ స్కూల్స్ మన దేశంలోని అత్యుత్తమ సైనిక అధికారులుగా తీర్చిదిద్దడంతో పాటు సివిల్ సర్వీసెస్, మెడిసిన్, ఇంజినీరింగ్, మర్చంట్ నేవీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ తదితర రంగాల్లో గణనీయమైన విజయాన్ని సాధించేలా తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు. 33 ఏళ్లుగా తమ విద్యాసంస్థలో చదివిన ఎందరో విద్యార్థులు సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్లో సీట్లు సాధించి ప్రయోజకులయ్యారని తెలిపారు. 2023 సైనిక్, నవోదయ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు, జాతీయ, రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సంబంధించి పూర్తి సమాచారానికి 93999 76999, 86888 88802లో సంప్రదించాలని తెలిపారు.

కీళ్ల మార్పిడి రోగులకు క్రీడా పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ సునందకుమార్ రెడ్

తిరుపతి తుడా: కీళ్ల మార్పిడి చేసుకున్న రోగులు పరుగులు పెట్టారు. ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రికి చెందిన మోకాళ్ల కీళ్ల మార్పిడి వైద్యులు డాక్టర్ సునంద కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 మంది కీళ్ల మార్పిడి చేసుకున్న రోగులకు ఆదివారం క్రీడా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. డాక్టర్ సునంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో 1200 మంది రోగులకు మోకాలు కీళ్ల మార్పిడి చేశామన్నారు. విజయవంతం కావడంతో వారికి పోటీలు నిర్వహించామన్నారు. 30 శాతం మంది ప్రజలు మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నారని, ఇందులో 60 ఏళ్ల పైబడిన వారే ఎక్కువ మంది ఉన్నారన్నారు. కీళ్ల మార్పిడి వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. అందరితో సమానంగా పనులు చేసుకోవచ్చని నిరూపించేందుకు పోటీలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఎమ్మెస్ సుబ్రహ్మణియన్, ఏవో తేజోవతి, సెక్రటరీ క్రాంతి, ఇతర వైద్యులు పాల్గొన్నారు.